కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, మే 3: కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన పేట జిల్లాను తొలగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం ఎంతోబాధగా ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా నుంచి రోడ్ షో నిర్వహించి, మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, నాయకులు జగదీశ్, ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మహిమూద్ పాల్గొన్నారు.

నారాయణపేటలో కరపత్రాలు అందించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రాజేందర్‌రెడ్డి

కడపరాయస్వామికి ప్రత్యేక పూజలు..

ధన్వాడ, మే 3: ప్రజల మద్దతు బీఆర్ఎస్ కే ఉందని నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గున్ముక్ల కడపరాయ స్వామికి పూజలు చేసిన అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, బీజేపీతో పదేండ్లుగా ఒరిగిందేమీ లేదని అన్నారు. కేసీఆ ర్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను ఆదుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. గున్ముక్లతో పాటు గోటూర్‌లో రోడ్ షోలు నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, సునిల్‌రెడ్డి, సచిన్, శ్రీనివాసులు, బాలరాజు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

హస్తం, కమలం ఒక్కటయ్యాయి..

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

పొన్నకల్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), మే 3 : కేసీఆర్‌ను అడ్డుకోవడం ఎవరి తరం కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అధినేతను ఎలా అడ్డుకుంటారని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డాకులతోపాటు రాచాల, పొన్నకల్, కందూరు, శాఖాపూర్, కాటవరం గ్రామాల్లో నాయకులతో కలిసి ఎంపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పొన్నకల్, కందూరులో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటై కేసీఆర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని, ఆయన బస్సుయాత్రకు ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి భయంతో ప్రచారాన్ని అడ్డుకోవాలనే 48 గంటల పాటు నిషేధం విధించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలిచ్చి.. ఐదు నెలలు గడిచినా వాటిని అమలు చేయలేదన్నారు. గతేడాది ఈ నెలలోనే చెక్‌డ్యాంలలో నీళ్లు ఉండే.. ఇప్పుడేమో చుక్కనీళ్లు లేవన్నారు. 'గతంలో ఊరి చెరువుకు నీళ్లు కావాలని, వడ్లు తీసుకెళ్లేందుకు ఒక్క లారీ రావడం ఆలస్యమైనా నాకు ఫోన్ చేసేవారు.. మరి ఇప్పుడు ఎవరినీ అడగడం లేదా' అని ఆల అడగగా.. మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని మహిళలు వాపోయారు. స్పందించిన ఆల.. ఇప్పుడైనా కారు గుర్తుకు ఓటేసి గెలిపించుకుంటే కొంత మేలైనా జరుగుతుందన్నారు. 'ప్రధాని మోదీ నాడు పాలమూరు గడ్డపై మాట్లాడుతూ.. దేశంలో మళ్లీ మేము అధికారంలోకి వస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదు. రాష్ట్రానికి కూడా చెప్పుకోదగ్గ పనులు చేయలేదు'. అని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో మన్నెను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, జయన్నగౌడ్, రమేశ్‌గౌడ్, చక్రధర్‌రెడ్డి, రంగన్నగౌడ్ తదతరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో సమావేశం..

భూత్పూర్, మే 3 : కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయారనిదేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన స్వగృహంలో కొత్తకోట మండలంలోని ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.

నేడు దేవరకద్రలో ప్రచారం..

దేవరకద్ర, మే 3 : ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

ఆలోచన లేక ఆగమైనం..

- పోమాల బీఆర్ఎస్ ప్రచారంలో బండారి పెంటమ్మ ఆవేదన

నవాబ్‌పేట, మే3: ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ నాయకులు మేము అదిచేస్తం... ఇది చేస్తం.. అని చెబితే నమ్మి ఓట్లేసి ఆగమైనం నాయనా.. అంటూ పోమాల గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బండారి పెంటమ్మ బీఆర్ఎస్ నాయకుల ఎదుట తన గోడును వెల్లబోసుకుంది. శుక్రవారం పోమాలలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగానే మండల యూత్ వింగ్ మండల అధ్యక్షుడు మెండి శ్రీను, సోషల్ మీడియా ఇన్‌చార్జి జైపాల్‌రెడ్డి శుక్రవారం పెంటమ్మ ఇంటికి వెళ్లారు. పెంటమ్మ రొట్టెలు చేస్తూ కనిపించగా పలుకరించారు. తులం బంగారం, నెలకు మహిళలకు రూ.2,500లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రుణమాఫీ ఇంకా ఎన్నో ఇస్తామంటే ఆశపడి ఓట్లేసినం. కానీ కొత్తవి రాకపోగా ఇప్పటికే వచ్చేటివి ఆగిపోయినయ్ నాయనా.. తినేగిన్నెలో మన్ను పోసుకున్నట్లయ్యిందంటూ నిరాశను వ్యక్తం చేసింది. కేసీఆర్ ఉన్నంగ మంచిగ ఉంటుండె, ఈసారి ఆయన రావాలి అంటూ తన అభిప్రాయాన్ని కుండబద్ధలు కొట్టింది.

ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులతో గోడు వెల్లబోసుకుంటున్న బండారి పెంటమ్మ

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి

ఊట్కూర్, మే 3: ఉపాధి హామీ పనుల్లో జిల్లాలోనే ఊట్కూరు మండలం వెనుకబడి ఉందని, కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని నారాయణపేట జెడ్పీ సీఈవో జ్యోతి, డీఆర్‌డీఏ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతినెల రోజ్ గార్ దివస్ (ఉపాధి దినం) నిర్వహించి కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. మండలంలో 16శాతం మంది కూలీలు మాత్రమే పనులకు హాజరవుతున్నారని, మరో మూడు రోజుల్లో కూలీల సంఖ్యను పెంచకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పార్లమెంట్‌లో పాలమూరు వాణి వినిపిస్తా

- బీజేపీ అభ్యర్థి డీకే అరుణ

మరికల్‌లో మాట్లాడుతున్న డీకే అరుణ

మరికల్/ధన్వాడ, మే 3: తనను గెలిపిస్తే పార్లమెంట్‌లో పాలమూరు జిల్లా వాణి వినిపిస్తానని బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మరికల్, పెద్దచింతకుంట, ధన్వాడ మండలంలోని కొండాపూర్, కంసాన్‌పల్లిలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రజలు బీజేపీని గెలిపించాలని కోరారు. మరికల్‌లో వివిధ పార్టీలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసులు, రతంగ్‌పాండురెడ్డి, సత్యయాదవ్, నర్సన్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వేణుగోపాల్, జెడ్పీటీసీ విమలమ్మ, ఎంపీటీసీలు ఉమేశ్ పాల్గొన్నారు.

ఈవీఎంల రెండో విడుత ర్యాండమైజేషన్ పూర్తి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవికుమార్

మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవికుమార్

మహబూబ్‌నగర్, మే 3: మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజవర్గాలకు సంబంధించి ఈవీఎం రెండోవిడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు షేవాంగ్ గ్యాచో భూటియా ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.

పోస్టల్ బ్యాలెట్ జాగ్రత్తగా నిర్వహించాలి

నారాయణపేట టౌన్, మే 3: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

దాసరిదొడ్డిలో మాట్లాడుతున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, మే 3: బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మక్తల్ మండలంలోని దాసరిదొడ్డితోపాటు పలుగ్రామాల్లో ఎంపీ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఉదయం ఇంటింటి ప్రచారం చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటి గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రంలో సంపన్న వర్గాలకు సుస్థిరమైన పాలన అందించి తెలంగాణ ప్రజల్లో బాపుగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేకపోయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి ప్రజలు కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఎంపీగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు.

ఓటమి భయంతోనే బెదిరింపులు

- సీపీఐ జాతీయ నాయకుడు నారాయణ

జడ్చర్ల, మే 3: దేశంలో మోదీ గ్యారెంటీ పోయిందని, ఈసారి ఎన్నికల్లో బీజేపీ సగానికి సగం ఓడిపోతున్నారని సీపీఐ జాతీయ నాయకుడు నారాయణ అన్నారు. శుక్రవారం రాత్రి జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, సీపీఐ నాయకులు నారాయణ పాల్గొని జడ్చర్ల ఫ్లైవర్ బ్రిడ్జీ నుంచి నేతాజిచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ రోడ్ షోలో వారు మాట్లాడారు. తెలంగాణలో ఓడిపోతున్నందువల్లే సీఎం రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ బీజేపీ నాయకులు భయపెడుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన మోదీ దేశద్రోహిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రేషన్‌కార్డులు ఇస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలించాలని కోరారు.

కావేరమ్మ పేటలో ఇంటింటి ప్రచారం..

జడ్చర్ల, మే 3: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.


జడ్చర్లలో అభివాదం చేస్తున్న నారాయణ, వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

టెన్త్ సప్లమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించాలి

పాలమూరు, మే 3: పదో తరగతి సప్లమెంటరీ విద్యార్థుల పరీక్ష రుసుము ఈనెల 16వ తేదీ వరకు తమ పాఠశాలల్లోనే చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. రుసుము 3 సబ్జెక్టులకు రూ.110, అంతకన్నా ఎక్కువగా ఉంటే రూ.125 చెల్లించాలని, అదేవిధంగా రూ.50 అదనపు రుసుముతో వారి సంబంధిత సబ్జెక్టులో పరీక్ష ప్రారంభానికి 2రోజుల ముందు వరకు చెల్లించుకోవచ్చని తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

దామరగిద్ద, మే 3: మండంలోని కానుకుర్తి పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ తరగతులను జిల్లా యువజన క్రీడా అధికారి శెట్టి వెంకటేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నారం వెంకటప్ప, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, వేసవి శిక్షణ శిబిరాల ఇన్‌చార్జి సాయినాథ్ పాల్గొన్నారు.

స్వార్థ ప్రయోజనాలకే పార్టీ మార్పు

భూత్పూర్, మే 3 : ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కదిరె శేఖర్‌రెడ్డికి ఉద్యమ నేపథ్యం లేకపోయినా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీ తరఫున ఎంపీటీసీ టికెట్ ఇచ్చి గెలిపించారన్నారు. అనంతరం వైస్ ఎంపీపీగా, ఎంపీపీగా పదవులు ఇస్తే విజ్ఞత లేకుండా అధికారం లేదని పార్టీని వీడడం సరికాదన్నారు. పార్టీ మారాక మన్నె జీవన్‌రెడ్డిని గాడ్‌ఫాదర్ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మత్స్య సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ మాట్లాడుతూ కదిరె శేఖర్‌రెడ్డికి నైతిక విలువలుంటే వెంటనే ఎంపీపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, యాదిరెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

నారాయణపేట/రాజాపూర్, మే 3: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పట్టుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా రమేశ్ అనే వ్యక్తి రూ.4.22లక్షల నగదును పట్టుకొని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా జిలాల్‌పూర్ చెక్‌పోస్టు వద్ద చేపట్టిన తనిఖీల్లో యాద్గిర్ జిల్లా నుంచి వస్తున్న వసీం అక్రమ్ వద్ద నుంచి రూ.లక్ష, గుర్మిట్కుల్ నుంచి వస్తున్న బీమప్ప వద్ద నుంచి రూ.93,850 నగదును స్వాధీనం చేసుకొని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ జాతీయ రహదారిపై ఆత్మకూర్‌కు చెందిన హరికుమార్, తిరుపతయ్య బొలెరో వాహనంలో హైదరాబాద్ నుంచి తరలిస్తున్న రూ.1.27లక్షల నగదును స్వాధీనం చేసుకొని, సీజ్ చేశామని ఎస్సై రవి తెలిపారు.

ఎంపీటీసీ మృతికి సంతాపం

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), మే 3 : చిన్నచింతకుంట మండలం లాల్‌కోట ఎంపీటీసీ శివరాజు అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. దీంతో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రాముతోపాటు పలువురు నివాళులర్పించి సంతాపం తెలిపారు.

కారు బోల్తా : ఒకరి మృతి

దేవరకద్ర, మే 3 : మండలంలోని డోకూర్ సమీపంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం..కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లికి చెందిన స్వరూపారాణి(28) కుటుంబ సభ్యులతో కలిసి కారులో హైదరాబాద్‌కు వెళ్తుండగా, డోకూర్ సమీపంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల మలుపు వద్ద కుక్క అడ్డం రావడంతో కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో స్వరూపరాణి అక్కడికక్కడే మృతిచెందగా, కారులో ఉన్న మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు చికిత్స కోసం తరలించారు.

ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తాం

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

తీలేరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మరికల్, మే 3: కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15నాటికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాద్వార్, తీలేరు, రాకొండ, పుసల్‌పాడ్, ఎల్లిగండ్ల, మరికల్ గ్రామల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో లాగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి ఓటు వేసి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నారాయణపేట డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, నాయకులు సూర్య మోహన్, గొల్లకృష్ణయ్య, వీరన్న, ఎంపీటీసీ సునీత, రేవతమ్మ, నరహరి, రాజు, యాతమ్మ, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పోస్టర్లలో డీసీసీ అధ్యక్షుడు ఎక్కడ?

డీసీసీ అధ్యక్షుడి ఫొటోలేని పోస్టర్‌ను ఇన్‌చార్జికి చూపిస్తున్న నాయకులు

మరికల్, మే 3: నారాయణ పేట నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల వాల్‌పోస్టర్‌లో నారాయణ పేట డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఫొటో లేకుండా వాల్‌పోస్టర్లు ఎలా వేస్తారని తీలేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మండల ఇన్‌చార్జి వేణుగోపాల్‌ను నిలదీశారు. ఫొటో వేయకపోవడంపై మండల నాయకులను హెచ్చరించారు. పార్టీ కోసం పని చేస్తున్న నాయకులకు బదులుగా ఇతరుల ఫొటో ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఇలాగైతే పార్టీకి నష్టం జరుగుతుందని చెప్పారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మరోసారి ఇలా జరగకుండా చూస్తామన్నారు.

ఎన్నికల నియమావళి వర్తించదా?

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ వాల్ పోస్టర్లు అతికించినా అధికారులు పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ వారికి ఎన్నికల నియమావళి వర్తించదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తీలేరు, మరికల్, మద్వార్ తదితర గ్రామాల్లో పోస్టర్లను గ్రామ కార్యదర్శులు ఎందుకు తొలగించడం లేదని అంటున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, మే 3 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు ఏపీలోని వెంకటగిరిలో గల ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో 53 సీట్లు, తమిళనాడులోని సేలంలో 12సీట్లు, కర్నాటకలోని గడగ్‌లో 4 సీట్లు ఉన్నాయని, మూడేండ్ల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సులకు దరఖాస్తులు కోరుతున్నట్లు చేనేత, జాళి శాఖ సహాయ సంచాలకులు డి.బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై ఉండి 2024 జూలై 1నాటికి బీసీ జనరల్ కేటగిరి వారు 15నుంచి 23 ఏండ్లలోపు వయస్సు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ వారికి 15నుంచి 25ఏండ్ల వయస్సు లోపు ఉండాలని తెలిపారు. దరఖాస్తులను జూన్ 1వ తేదీ వరకు స్వీకరిస్తారని, మరిన్ని వివరకు 98661 69908, 9010 24054, 08625-295003ను సంప్రదించాలని పేర్కొన్నారు.

మన్నెను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

దేవరకద్రలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట : జాజాపూర్‌లో ప్రచారం..

జడ్చర్ల 6వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

దేవరకద్ర, మే 3 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, కాంగ్రెస్, బీజేపీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని గులాబీ పార్టీ మండలాధ్యక్షుడు జెట్టినరసింహారెడ్డి, ముడా మాజీ డైరెక్టర్ కర్ణం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్లెలపాపయ్య కుంటలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పదేండ్ల కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, బాలరాజు, ఆంజనేయులు, యుగేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సయ్యద్ గౌస్, పాషా, చల్మారెడ్డి, అంబేద్కర్ పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, మే 3: పేట మండలంలోని జాజాపూర్‌లో శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు శాంతకుమార్, వెంకటప్ప, అలీశెర్, జావిద్, వెంకటప్ప, హన్మంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, మే 3 : ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హస్నాపూర్‌లో ప్రచారం నిర్వహించారు.

పట్టించుకోని వారిని నమ్మొద్దు..

మిడ్జిల్, మే 3: ఎన్నికల్లో మోసపూరిత హామీలిచ్చి మోసం చేసిన పార్టీలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూర్, వెలుగొమ్ముల, అయ్యవారిపల్లి, చిల్వేర్, మల్లాపూర్, బోయిన్‌పల్లి గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖబాలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, బంగారు, భీమ్‌రాజు, జంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట య్య, కృష్ణయ్య, రాములు, సత్యం, తిరుపతి, గోపాల్, జగన్‌గౌడ్ ఉన్నారు.

ఇంటింటి ప్రచారం..

కోస్గి, మే 3 : బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గులాబీ పార్టీ నాయకులు వెంకట్‌నర్సింలు, కోన్నేర్ సాయప్ప ఓటర్లను కోరారు. శుక్రవారం కోస్గి మున్సిపాలిటీలోని 8, 9,